# 18 వ వసంతంలోకి ... సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

మంగళవారం 29 అక్టోబర్ 2024 | పేజీలు : 11


## ప్రజావాణికి 60 ఫిర్యాదులు

- పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) : ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేధిక ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం నాడు 60 ఫిర్యాదులు వచ్చాయని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్‌లో పెట్టకుండా సత్వరమే పరిష్క రించాలని సంబంధింత అధికారులను ఆయన ఆదేశించారు. సోమ వారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. మిగతా 2లో

# మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**సర్పంచ్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల వితరణ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్**



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః

రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారులు అభివృద్ధికి కట్టుబడి ఉందని,మత్స్య కారులు సంక్షేమ పథకాలు ఉపయోగించుకొని బాగుపడాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామ పరిధిలో ఉన్న సర్పంపల్లి ప్రాజెక్టు లో చేప పిల్లల వితరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... చెరువులు, డ్యాం లు వర్షాల కారణంగా నిండి ఉన్నాయని,చేప పిల్లల వితరణ సాధారణ ప్రక్రియ అన్నారు.గత ప్రభుత్వాలు 50 శాతం సబ్సిడీ ఇస్తే,రేవంత్ రెడ్డి ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుం దన్నారు.చేపల పెంపకంలో మేలు రకం, ధర ఎక్కువ పలికే జాతులను ఎంచుకోవాలని తెలిపారు.చేపల రవాణా కోసం రోడ్డు సదుపాయం ఏర్పాటు చేస్తామన్నారు. సగంలో ఉన్న మత్స్య శాఖ భవనం ను కట్టేందుకు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. చెరువుల అభివృద్ధి,టూరిజం కింద అభివృద్ధి చేస్తామని చెప్పారు.విద్యార్థులకు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు.రూ.450 కోట్లతో రోడ్లు అభివృద్ధి చేశామని అన్నారు. రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ.... సభ్యత్వంలో అధికారులకు ఇబ్బందులు పెడితే సహించేది లేదన్నారు.146 చెరువులలో చేపలు వితరణ ఉంటుందన్నారు. నీలి విప్లవం ద్వారా చేపల పెంపకం భారీగా జరుగుతుందన్నారు. మత్స్య కారులు చెరువులలో చేపలు పట్టి ఆర్థిక అభివృద్ధి సాధించాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు తూ.చ తప్పకుండా పాటిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్,రాం చందర్ రెడ్డి,కిషన్ నాయక్,రమేష్ కుమార్,జాఫర్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ కమిటీలా... కాంగ్రెస్ కమిటీలా...

**మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్**



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 28) : లబ్దిదారులను ఎంపిక చేసే క్రమంలో ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ నాయకులు తప్ప ఇతరులు కరువయ్యారని షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్ విమర్శించారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్‌లు మంజూరైన లబ్దిదారులు ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు చేస్తున్న పనిని చూసి భయపడుతున్నారన్నారు. ఇండ్లు మంజూరై పట్టాలు చేతికందే సమయంలో లబ్దిదారుల ఎంపిక మళ్లీ జరగాలని కోరడం శోచనీయమన్నారు. కేవలం షాద్‌నగర్ నియోజకవర్గంలోనే ఇలా ఉందా..? లేక తెలంగాణ వ్యాప్తంగా లబ్దిదారుల ఎంపిక మళ్లీ కొనసాగిస్తారా అని వారు విమర్శించారు. ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ కార్యకర్తలే కమిటీ సభ్యులుగా వార్డుల్లో తిరుగుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో 1694 ఇళ్లకు గాను 1383 ఇండ్లు మంజూరైనట్లు ఆయన గుర్తు చేశారు. లబ్దిదారుల ఎంపిక కూడా రాజకీయాలకతీతంగా రెవెన్యూ అధికారుల సమక్షంలోనే క్షుణ్ణంగా పరిశీలన జరిపి ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం షాద్‌నగర్ పట్టణంలో జారీ అయిన 1713 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు సంబంధించి సీరియల్ నెంబర్లు తారుమారయ్యాయని, సమాచార హక్కు చట్టం ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. నిర్మాణం జరిగిన ఇండ్లు లబ్దిదారులకు కేటాయింపు వరకు వచ్చిన తర్వాత గందరగోళం సృష్టించడం తగదని, ఎంతో కాలం పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పేదలకు ఎప్పుడు అందిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్లు కానుగు అంతయ్య, రేటికల్ నందీశ్వర్, ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, గౌస్ జానీ, యుగంధర్, మహ్మద్ ఎజాజ్, సుధీర్, చీపిరి రవి యాదవ్, సలీం, పిల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగిలేటికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన తాండూరు ఎమ్మెల్యే

**మంత్రితో పలు విషయాలు చర్చించిన ఎమ్మెల్యే**



తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః తెలంగాణ రాష్ట్ర హౌ సింగ్, సమాచారపౌర సంబంధాలు, హౌ సింగ్, శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని సోమవారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కలిశారు మంత్రి పొంగులేటి జన్మదినం సందర్బంగా ఎమ్మెల్యే ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు పలువురు పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంత్రి నివాసానికి చేరుకొని మంత్రి ని శాలువాలతో సన్మానించి బర్త్ డే విషెస్ చెప్పారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంత్రి పొంగులేటి తో పలు విషయాలు చర్చించారు ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధార సింగ్, తదితరులు ఉన్నారు.

## బీజేఎంసీలో అధ్వాన్నంగా రోడ్లు

- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
- చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న వైనం
- సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రోడ్ల వ్యవస్థ రోజు రోజుకు అధ్వాన్నంగా మారుతుంది. పట్టిం చుకో వాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లుగా వ్యవహ రిస్తుం డటంతో నిత్యం ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. మిగతా 2లో

## మేడ్చల్ జిల్లాలో బదిలీల పర్వం

- కీసర ఆర్డీవో సిరిసిల్లకు బదిలీ - సైదులుకు కీసర
- కృష్ణారెడ్డి భువనగిరి ఆర్డీవో - జిల్లా మత్స్యశాఖ అధికారిగా సుకీర్తి
- బీసీ శాఖ అధికారిగా ఇందిరా




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో బదిలీల పర్వం కొనసాగుతోంది. ప్రభుత్వం అధికారుల. బదిలీలకు అవకాశం ఇవ్వటం తో జిల్లాలో కొంత మంది కొత్త వారు వచ్చి చేరుతుండగా, మరి కొంత మంది జిల్లా నుంచి బదిలీలు, పదోన్నతుల పై ఇతర జిల్లాలకు వెళుతున్నారు. ఇందు లోభాగంగా, మిగతా 3లో

# ప్రజల చూపు బీజేపీ వైపు

## బీజేపీ నేతల పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి





చౌదరిగూడ, మేజర్‌న్యూస్ (అక్టోబరు) : బీజేపీ సభ్యత్వ కార్యక్రమం వేగవంతం నిర్వహించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా మండల పార్టీ అధ్యక్షుడు బోయ కుర్మయ్య ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని చౌదరిగూడ, వీరన్న పేట, గాలిగూడ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రతి పోలింగ్ బూత్ నుంచి 200 సభ్యత్వాలు పూర్తి చేయాలని అన్నారు. ఎక్కడికి వెళ్ళినా ప్రజలు కాంగ్రెస్‌పై వ్యతిరేకత చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాలాచారి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. పూర్తి చేసిన వారు క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. బీజేపీ చేతి వృత్తుల రాష్ట్ర కన్వీనర్ మచ్చా సుధాకర్ రావు మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో రైతులు నిరాశతో ఉన్నారని తెలిపారు. రుణ మాఫీ కాలేదని,రైతు భీమా అందడం లేదని ఆందోళన చెందుతున్నారని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల లో తమ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గొల్ల మల్లేష్, మహేందర్ రెడ్డి, డాక్టర్ జగదీశ్వర్, కే. నరేందర్, గొల్ల రాజు, రవీందర్ రెడ్డి, మహేందర్, కే. యాదయ్య, శివ కుమార్, భీమయ్య, మహేష్ ఉన్నారు.

# బీజేఎంసీలో అధ్వాన్నంగా రోడ్లు



**మొదటిపేజీ తరువాయి...** ప్రయాణాలు సాగించాలంటేనే సామాన్య ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల్లో మాత్రం చలనం కలగడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. ప్రధానంగా కార్పోరేషన్ పరిధిలోని కేకే నగర్ ఫేస్ 1 నుంచి ఫీల్ గుడ్ హోమ్స్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం గత శతాబ్ధ కాలం నుంచి అధ్వాన్నంగా ఉంది. ఈ రోడ్డు మార్గం నుంచి ప్రతినిత్యం వందలాది ద్విచక్ర వాహనాలు రాకపోకలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ఈ రోడ్డును బాగు చేయలేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజలకు అవసరం ఉన్న చోట రోడ్లు వేయకుండా ప్రజా ప్రతినిధుల అడుగులకు మడుగులు వత్తే వారి నివాసాల వద్ద కార్పోరేషన్ నిధుల నుంచి కోట్ల రూపాయలు ఖర్చు చేసి రోడ్లు వేయిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మార్గం అడుగులో గుంతలతో వాహనదారులు అవస్థలు పడుతున్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ వారు నిమ్మకునీరెత్తినట్లు ఉండటంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి కేకే నగర్ ఫేస్ 1 నుంచి ఫీల్ గుడ్ హోమ్స్‌కు వెళ్లే రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. లేని పక్షంలో అధికారుల పని తీరుపై సీడీఎంఏలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## లెనోరా ప్రైడ్ ఉన్నత పాఠశాలకు మండల విద్యాధికారి నోటీసు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28): ఆమనగల్లు పట్టణంలోని లెనోర ప్రైడ్ ఉన్నత పాఠశాలలో బాలురు, బాలికలకు ఒకే మూత్రశాల, మరుగుదొడ్లు ఏర్పాటుచేయడంపై గతంలో పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాధికారికి ఫిర్యాదుచేశారు. దీంతో గతవారం రోజుల కిందట పాఠశాలను మండల విద్యాధికారి పాండు సందర్శించి వెంటనే బాలికలకు, బాలురకు విడివిడిగా మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటుచేయించాలని పాఠశాల యాజమాన్యానికి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికి సోమవారం పాఠశాలను ఎంఇఓ పాండు మరోమారు సందర్శించగా మూత్రశాలలు, మరుగుదొడ్ల ఏర్పాటుకై ఎలాంటి చర్యలు చేపట్టనట్లు గుర్తించి పాఠశాల యాజమాన్యానికి సంజాయిషీ నోటీసును అందజేశారు. నోటీసుకు సంజాయిషీ అనంతరం తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంఇఓ పాండు తెలిపారు.

## నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్. జ్ఞానేశ్వర్



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 28): నగరపాలక సంస్థ కార్యాలయం మీర్పేట్ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ జ్ఞానేశ్వర్. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి. చంద్రశేఖర్ గుప్తా బదిలీపై ఘట్కేసరం మున్సిపాలిటి కమిషనరు గా వెళ్లినందున, ఆర్. జ్ఞానేశ్వర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి బదిలీపై వచ్చి మీర్పేట్ కమిషనర్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

## మార్కెట్ యార్డు పనులను పరిశీలించిన చైర్‌పర్సన్ హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు28): తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం మార్కెట్ యార్డు , బిసి కమ్యూనిటీ హాల్ పనులను సూరం చెరువు బతుకమ్మ ఘాట్ ఏర్పాటు కొరకు స్థలంను చైర్ పర్సన్ బరిగెల హేమలతరాజు గౌడ్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ ఎరుకల శివకుమార్‌గౌడ్, బాదావత్ రవినాయక్, నాయకులు జయరాజ్, పాశం కృష్ణ, కృష్ణ ముదిరాజ శ్రీనివాస్ నాయక్, రాజు లవకుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జియం విజేత సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య





శంకరపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 28) శంకర్పల్లి పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందడం సంతోషకరంగా ఉందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యలు ఉన్నారు. శంకర్పల్లి పట్టణ కేంద్రంలో చేవెళ్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జి ఎం విజేత సూపర్ మార్కెట్ ను మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నంతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంకర్పల్లి పట్టణంలో పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ మరియు సూపర్ మార్కెట్ లు రావడంతో ప్రజలకు నగరానికి పోకుండా అందుబాటులో ఉన్నాయని వారు అన్నారు. ఇలాంటివి రావడం వలన కొంతమందికి ఉపాధి కూడా లభిస్తుందని ఆయన తెలిపారు. కొత్త సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు గోవింద్ రెడ్డి, మల్లారెడ్డి, చంద్రయ్య, సుధాకర్ రెడ్డి లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, శంకర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, నాయకులు మల్లేశం, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిని కలిసిన ఆకునూరి మురళి



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్) తెలంగాణా రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యని మర్యాద పూర్వకంగా కలిసారు. రాజేంద్ర నగర్ లోని విశ్వ విద్యాలయం పరిపాలనా భవనం లోని ఉపకులపతి కార్యాలయం లో వీరి భేటీ జరిగింది.రాష్ట్రం లోని విద్యారంగానికి సంబంధించిన వివిధ అంశాలపైన వీరిరువురూ చర్చలు జరిపారు.

# ప్రజావాణికి 60 ఫిర్యాదులు

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు చెందినవి 42, ఇతర శాఖలకు సంబంధించిన 18తో కలిపి మొత్తం 60 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# స్వాగతం - వీడ్కోలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28):జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా బి వెంకట్ రామ్ సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అలాగే ఇదివరకు ఉన్న కమిషనర్ వాణిరెడ్డి తుక్కుగూడ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్తున్న సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ బి వెంకటరెడ్డి మాట్లాడుతూ. మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రోడ్లు, పారిశుద్ధ్యం లాంటి వాటిపై దృష్టి సారించి, జల్ పల్లి మున్సిపాలిటీ పచ్చదనానికి కృషి చేస్తానన్నారు.మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ, అనుమతులు లేకుండా అక్రమంగా వెలుస్తున్న పరిశ్రమలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



# కీచక లెక్చరర్ జెమిల్‌పై ఫోక్సో కేసు నమోదు చేయాలి

● విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక లెక్చరర్
● పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘటన


పోలీస్‌ల అదుపులో కీచక లెక్చరర్

పెద్దేముల్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 28)ః పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హింది లెక్చరర్ కొన్ని రోజులుగా విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తు న్నాడు అని కొందరు విద్యార్తినులను టార్గెట్ చేసి వాష్ రూమూల దగ్గర నిలబడి, అసభ్యంగా మాట్లాడటం, విద్యార్థినిల శ రీరాలపై చేతులు వేయడం వారిని తాకడం లాంటి ప్రవర్తన చేస్తున్నాడు అని,విద్యార్థినిలు తమగొడును కుటుంబ సభ్యుల వద్ద చెప్పుకున్నారు. కాగా ఇలా చాలా రోజులుగా జరుగుతున్నా ఆ లెక్చరర్ పై ఎవరూ ఎలాంటి చర్యలు తీసుకోలేరు. కాగా గత మూడురోజుల క్రితం మళ్ళీ ఇలాంటి ఘటనే జరిగింది. దీంతో ఆ విద్యార్థిని తమ కుటుంబ సభ్యులకు చెప్పడం తో ఆ విషయం పలు పత్రిక లలో ప్రచురితం అయ్యాయి. దీంతో సోమవారం పలువురు యువకులు, వివిధ పార్టీల నాయకులు, పెద్దేముల్ ప్రభుత్వ కళాశాల లో బైటయించి పెద్దఎత్తున నినాదాలు చేస్తూ.. కీచక లెక్చరర్ ను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేసి, అతనిపై ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు... ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ శంకర్ నాయక్, మరియు ప్రిన్సిపల్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కొమ్ము రజిత మాట్లాడుతూ... ఈ లెక్చరర్ కళాశాల విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మాట వాస్తవమే నని, కావున ఈ విషయమై...పై అధికారులకు లేక రాస్తున్నాము అని, లెక్చరర్ పై శాఖాపరమైన చర్యలు తప్పవు అని తెలిపారు. ఈ విషయమై విద్యార్థిని కుటుంబ సభ్యులు పెద్దేముల్ పోలీసులకు ఫిరియాదు చేశారు. దీంతో పెద్దేముల్ పోలీసులు కీచక లెక్చరర్ పై ఫోక్సో కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ గిరి తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రమేష్, ఎల్లారెడ్డి, స్థానిక యువకులు తదితరులు ఉన్నారు.



# మాస్టర్ ప్లాన్ సర్వే పూర్తి

● 10 రోజులుగా టిపిఓ వేణుగోపాల్ ఆద్వర్యంలో కొనసాగిన సర్వే ● ఆకరి రోజు సర్వే ఆఫ్ ఇండియా టీమ్, డిటిసిపి టీమ్‌తో సమావేశం నిర్వహించిన చైర్‌పర్సన్ మంజుల రమేష్


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మంజుల రమేష్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28)ః సర్వే ఆఫ్ ఇండియా టీమ్ ఆధ్వర్యంలో అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా గత 10 రోజులుగా డ్రోన్ కెమెరాల ద్వారా నడుస్తున్న వికారాబాద్ మున్సిపల్ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే మొదటి దశ పూర్తయింది. దీంతో సోమవారం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ వారితో సమావేశం నిర్వహించారు. మాస్టర్ ప్లాన్ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన సర్వే ఆఫ్ ఇండియా టీమ్, డిటిసిపి టీమ్ తో పాటు మున్సిపల్ సిబ్బందిని చైర్ పర్సన్ అభినందించారు. ఈ సర్వే రిపోర్ట్‌ను ప్రభుత్వానికి పంపించి పూర్తి మాస్టర్ ప్లాన్ తయారు చేయాల్సి ఉంటుందని చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాకేష్ రెడ్డి, టిపిఓ వేణుగోపాల్, సర్వే ఆఫ్ ఇండియా టీమ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపైన టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు...

● జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాలు జరిగితే టాస్క్ ఫోర్స్‌కు సమాచారం ఇవ్వండి జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28):జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అక్రమ రవాణా, అసాంఘిక కార్య కలాపాలపైన దాడులు నిర్వహించడం జరుగుతుంది ఇటీవల జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం అధికారులు వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరు మందిని అదుపులోకి తీసుకోని వారి నుంచి గల 21,570 రూపాయల డబ్బులు,4 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.అదే విధంగా వికారాబాద్ పిఎస్ పరిధిలోని సూర్యప్రకాష్ కాలనీలో ఆటో ట్రాలీలలో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్న ఇద్దరూ వ్యక్తులను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకొని వారి నుండి మొత్తం



(7.8) క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని పిడిఎస్ బియ్యన్ని తరలిస్తున్నా 2 ఆటోలను సీజ్ చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు.అదే విధంగా జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం యాలాల్ పోలీస్ స్టేషన్ పరిమితులలోని మార్కండేయ కాలనీలో పేకాట ఆడుతున్న వారిపైన దాడి చేసి పేకాట ఆడుతున్న 7 గురు సభ్యులను పట్టుకున్నారు. వారి నుంచి 16,120 రూపాయలు,మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని యాలాల్ పీఎస్‌లో కేసు నమోదు చేశారు.

జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగిన, ఇసుక, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా లు కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అక్రమ రవాణాలు, అసాంఘిక కార్యకలాపాల గురించి టాస్క్ ఫోర్స్ అధికారులకు సంప్రదించడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు.

# రూ. 1.14 కోట్లతో 24 దుకాణాల సముదాయానికి భూమి పూజ

● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


పూజ చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః వికారాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో రూ. 1.14 కోట్లతో నూతనంగా నిర్మించే 24 దుకాణాల సముదాయానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ భూమి పూజ చేశారు. సోమవారం వికారాబాద్ మార్కెట్ కమిటీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇక్కడే ఖర్చు చేసుకోవచ్చని, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అనుమతులు ఇచ్చారని, అవసరమైన పనులు చేసుకోవాలని, మార్కెట్‌లో అవసరమైన ఇతర వసతులకు కూడా నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. వచ్చే అయిదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గాన్ని భారీ ఎత్తున అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను అమలు చేస్తారు, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే వరకు విశ్రమించారు. వుడా ఏర్పాటుతో జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగబోతుందన్నారు. పట్టణాలు, గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

# దమ్మాయిగూడలోని పలు వార్డుల అభివృద్ధి పనులకు తీర్మానం : చైర్ పర్సన్ ప్రణీత

కీసర, మేజర్ న్యూస్:దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరములో చైర్ పర్సన్ ప్రణీత అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. 1 నుండి 18 వార్డులకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి వార్డుకు రూ. 30 లక్షలు చొప్పున మొత్తం ఐదు కోట్ల నలభై లక్షలతో అభివృద్ధి పనులు చేయుటకు తీర్మానం చేశారు. మున్సిపల్ పరిధిలోని 1-18 వార్డులలో మంచి నీటి సరఫరా మోటార్ల రిపేరు కొరకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి పది లక్షలు, దమ్మాయిగూడ మున్సిపాలిటిలో విలీనము కాబడిన 6 గ్రామ పంచాయితీల మంచినీటి సరఫరా మెంటైనెన్స్ నిమిత్తం మున్సిపల్ సాధారణ నుండి పదిహేడు లక్షలు, హరిత హారం మొక్కలు సంరక్షణ కొరకు నర్సరి మెంటైనెన్స్, గేట్లు ఫెన్సింగ్ రిపేరు నిమిత్తము మున్సిపల్ నిధుల నుండి ఐదు లక్షలు,రోడ్డు వెడల్పులో మున్సిపల్ కార్యాలయము తొలగించు కారణంగా మున్సిపల్ సాధారణ నిధుల రెండు కోట్ల యాభై లక్షలతో నూతన భవనము ఏర్పాటు చేయుటకు, పలు అభివృద్ధి పనులు చేయుటకు పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సాధారణ సమావేశంలో మున్సిపల్ చైర్



పర్సన్ ప్రణీత, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషన ర్ ఏ .నాగమణి, డి.ఈ.ఈ ఎస్.బాల మురళి,టీపీస్ శ్రీదేవి, మేనేజర్ ఏ .వెంకటేశం, కౌన్సిలర్లు నాగయిపల్లి సుజాత, మంగల్ పురి వెంకటేష్, వరగంటి వెంకటేష్, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, ముప్ప శ్రీలత,గురు వెల్లి వెంకటరమణ,పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్,మాదిరెడ్డి నరసింహారెడ్డి, రామారం శ్రీహరి గౌడ్,కో ఆప్షన్ సభ్యులు,వడియాల రజిని, వహిదా బేగం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో బదిలీల పర్వం

**మొదటిపేజీ తరువాయి...** సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణా రెడ్డి యాదాద్రి - భువనగిరి జిల్లాలోని భువనగిరి డివిజన్ ఆర్.డీ.వోగా వెళ్లారు. శిశు సంక్షేమ శాఖకు ఇక్కడికి కొత్త అధికారి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. అలాగే, జిల్లా కలెక్టరేట్‌లో భూ - పరిపాలన శాఖ అధికారిగా పనిచేస్తున్న సైదులును కీసర డివిజన్ ఆర్.డి.వోగా వేశారు. అలాగే, ఇక్కడ ఆర్.డి.వోగా పని చేస్తున్న వెంకట ఉపేందర్ రెడ్డిని సిరిసిల్ల డివిజన్ ఆర్.డి.వోగా వేశారు. అలాగే, జిల్లా మత్స్య శాఖ అధికారిగా సుకీర్తి నిన్ననే బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన పూర్ణిమ సింఘ్‌ను రాష్ట్ర మత్స్య శాఖ కార్యాలయానికి బదిలీ చేశారు. అదేవిధంగా, మేడ్చల్ జిల్లా బీ.సీ వెల్ఫేర్ ఆఫీసర్ గా పనిచేస్తున్న కేశూరాం నాయక్ ను రంగారెడ్డి జిల్లా కు ప్రమోషన్ పై పంపించారు. ఇక్కడ కు బి.సి శాఖ ఇంచార్జీగా మహబూబ్ నగర్ జిల్లా అధికారిని ఎం. ఇందిరకు అదనపు బాధ్యతలు అప్పగించారు. మరి కొంత మంది అధికారులకు జిల్లాలో ప్రమోషన్లో, బదిలీనో జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

సూర్య
www.suryaa.com
మంగళవారం
29 అక్టోబర్ 2024

# కబ్జా కాదు - బంజారాల భవనం కోసం నిర్మించే స్థలమే

## ★ కార్పొరేటర్ హోదాలో ఉంటూ అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 28): కబ్జా చేసి నిర్మించుకుంటున్న సొంత ఇంటి స్థలం కాదు, బంజారాల కమ్యూనిటీ హాల్ అని తెలియజేస్తూ అసత్య ఆరోపణలు మానుకోవాలని కార్పొరేషన్ మేయర్ ఎం. దుర్గా దీప్లాల్ చౌహన్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ జిల్లెలగుడ మిథిలానగర్ లక్ష్మీ నరసింహా కాలనీలోని బంజారాల కమ్యూనిటీ హాల్ కోసం గత ప్రభుత్వ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యురాలు భూమి కేటాయించడం జరిగింది. ఆ భూమి కేటాయించినప్పుడు అక్కడ బంజారాల కుల దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ హోమం తోపాటు తదితరి కార్యక్రమాలు జరిపారు. ఇప్పుడు కొందరు సంత్ సేవలాల్ మహారాజ్ గుడి కట్టాక ఇండిపెండెంట్ హౌస్ నిర్మించుకుంటున్నారని ఆరోపణలు చేస్తున్నారు.కానీ ఇప్పుడు అది మీర్పేట్ కార్పొరేషన్ బి.ఆర్.యస్ పార్టీ మేయర్ భర్త యం.దీప్లాల్ చౌహన్ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ స్థలాన్ని కాజేసి ఇండిపెండెంట్ హౌస్ నిర్మించుకుంటున్నాడని చేస్తున్న ఆరోపణలను ఖండించారు. అసంబంద్ధమైన, నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలని, నిజా నిజాలు తెలుసుకోవాలని మేయర్ భర్త దీప్లాల్ చౌహన్ సూచన చేశారు. సోమవారం నగరపాలక సంస్థ అధికారులను వెంటబెట్టుకొని వెళ్లి అట్టి స్థలాన్నికీ సంబంధించిన డాక్యుమెంట్లను చూపించారు. కార్పొరేషన్లో ఏలాంటి కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు అని అన్నారు. కార్పొరేషన్లో ఒక గిరిజనుడై కార్పొరేటర్ హోదాలో ఉన్న ఆరోపణలు చేయడంలో నిజా నిజాలు లేవని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా అతిక్రమించి నిర్మించినచో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేయర్ దుర్గ అధికారులకు ఆదేశించారు.

# పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**- బిఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై.ప్రణయ్ - రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి**





శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28) : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె.వై.ప్రణయ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున విద్యార్థులతో కలిసి శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె వై ప్రణయ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నాయి. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులకు గత 6 సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి యొక్క ప్రభుత్వం ఎందుకు విద్య రంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు. అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష, సతీష్, సాయి, స్పందన, సోనాలి,ప్రవళిక, తరుణ్, మహేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం -గోగిరెడ్డి లచ్చిరెడ్డి



యాచారం, మేజర్ న్యూస్, (అక్టోబర్ 28): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి మండల బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ... సభ్యత్వ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించాలని, రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ పని ఖతం చేయాలంటే మోడీ ప్రవేశ పెట్టిన పథకాలు, పేద ప్రజలకు, స్త్రీల కోసం కేంద్రం చేస్తున్న సహాయ సహకారాలను, నిధుల కేటాయింపులను ప్రజలకి అర్ధం అయ్యేవిధంగా చెప్పాలని, ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, పలు గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీ దుగా ప్రశంస పత్రం అందుకున్న శ్రీను



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28):జల్ పల్లి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం శ్రీను సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జీఎంఆర్ ఎయిర్పోర్టులో ఏర్ ఫీల్డ్ ఎన్విరాన్ మెంట్, మేనేజ్ మెంట్ కమిటీ నిర్వహించిన వైల్డ్ లైఫ్, బర్డ్ స్ట్రైక్ ప్రమాదాలు అరికట్టడంలో గత 2024 సంవత్సరంలో మున్సిపాలిటీ పరిధిలో నిబద్ధతతో విధులు నిర్వహించినందుకు, జీఎంఆర్ ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్ రామ్, తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్ అధికారులు ఉన్నారు.

# పేదల భూములు పేదలకే దక్కాలి



కందుకూరు, మేజర్న్యూస్ ( అక్టోబర్ 28):పేదల పేరున ఉన్న భూములు వారికే దక్కాలని సీపీఎం నాయకులు అన్నారు. కందుకూరు మండలం నేదునూరు రెవెన్యూ పరిధిలోని 154 సర్వే నంబర్లో ఇనాం భూమి 1954 నుండి 1993 వరకు హరిజనులు పట్టాకాలంలో వస్తున్నారు. ఎలాంటి ఫైల్ నంబర్ లేకుండా మునగాల వెంకట్రెడ్డి కబ్జా చేసి తన పేరున ఎక్కించుకున్నారని సోమవారం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పేద ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా పార్టి నాయకులు రాంచందర్, మండల కార్యదర్శి బి.శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి యాదయ్య, గ్రామస్తులు రంగం చెన్నయ్య, నర్సింహ, నాగని యాదయ్య, మిద్దె రాజయయ, గోపనే శ్రీనివాస్, బొర్ర సురేష్, మహి ళలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినంధన సభ




ఆమనగల్లు, మేజర్న్యూస్(అక్టోబర్ 28): ఆమనగల్లు పట్టణంలోని వివేకా విద్యాభారతి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీలలో ఉత్తమ ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయా విద్యార్థులకు సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంఇఓ పాండు ముఖ్య అతిధిగా హాజరై మెడల్స్ , మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఆమనగల్లు పట్టణానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మహమూద్, కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వివిధ మండలాల పిఇటిలు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్గా అల్లూరి వాణిరెడ్డి



మహేశ్వరం, మేజర్న్యూస్ (అక్టోబరు28): తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్గా అల్లూరి వాణిరెడ్డి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తుక్కగూడ కమిషనర్ వెంకట్రాం జల్‌పల్లి మున్సిపాలిటీకి బదితీ అయ్యారు. జల్‌పల్లి మున్సి పాలిటీ నుండి వాణిరెడ్డి తుక్కుగూడకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా వాణిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటానని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి
- ప్రజావాణికి 119 దరఖాస్తులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28):ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (119 ) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, రైతు రుణ మాఫీ, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్,వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్బిఐ కుల్కచర్ల మండల శాఖ మేనేజర్ డి.వినోద్ కుమార్, పల్లె సమగ్ర సేవా కేంద్రం నిర్వాహకురాలు జి.సునితా వెంకటేష్




బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందిస్తున్న మేనేజర్ వినోద్ కుమార్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కుల్కచర్ల శాఖ మేనేజర్ డి.వినోద్ కుమార్, పల్లె సమగ్ర సేవా కేంద్రం నిర్వాహకురాలు గుడాల సునితా వెంకటేష్ తెలిపారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పల్లె సమగ్ర సేవా కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన తుప్పలి ఆనంద్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించడంతో నామిని ఐనా మృతుడి సోదరుడు వెంకట్రాములు కు 2లక్షల రూపాయల బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులే అని ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. పిఎం జీవన్ జ్యోతి యోజన పథకం కింద 18 నుండి 50 సంవత్సరాల వయసు గలిగినవారు సం.నకు 436 రూపాయలను చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ఇన్సురెన్సు వస్తుందని తెలిపారు. అదే విధంగా పీఎం సురక్షా బీమా యోజన క్రింద 18 నుండి 70 సంవత్సరాల వయసు వారు 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా కింద 2 లక్షలు వరకు చెల్లిస్తారని, ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన వారికీ కూడా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, సాలె.దాసు, మాజీ ఎంపిటిసి సిహెచ్ ఆనందం, నాగని ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని గొరిగడ్డ తండాలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బుగ్య నాయక్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సోమవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్యకర్తల కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొత్త బలిజ రాజు, రాజప్ప, అంగూర్, రమేష్, బాల్య, రాములు, బాలాజీ, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులలో గిరిజనులకు అవకాశం కల్పించాలి

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వినతి



ఎమ్మెల్యేతో గిరిజన కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః నామినేటెడ్ పదవులలో గిరిజనులకు అవకాశం కల్పించాలని కుల్కచర్ల మండల గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డినీ కోరారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలోని పరిగిలో గిరిజన నాయకులు ఎమ్మెల్యేని కలిసి ఎన్నో ఏళ్లగా పార్టీ కోసం కష్టపడుతున్న గిరిజన నాయకులకు నామినేటెడ్ పదవులలో, జనరల్ కేటగిరీలో గిరిజనులకు అవకాశం కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నామినేటెడ్ పోస్టులలో గిరిజనులకు తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రవీందర్ నాయక్, విఠల్ నాయక్, శివరాం నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బూత్ స్థాయిల్లో ఓటరు ముసాయిదా జాబితాను ప్రదర్శించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28):నేడు (మంగళవారం) బూత్ స్థాయిల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ నియోజకవర్గంలోని 1133 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శింపచేయాలని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాలతో పాటు నారాయణపేట 4 మండలాలు, మహబూబ్ నగర్ (2) మండలాలు గండిడ్, మామదాబాద్ లలోని బూత్ స్థాయి అధికారులు మంగళవారం ఓటర్ ముసాయిదా జాబితాలను కార్యాలయ నోటీస్ బోర్డులలో ప్రదర్శింపచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికీ జాబితాలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లయితే జాబితాలో తమ పేర్లు నమోదు కాని ఎడల 18 సంవత్సరాలు నిండిన యువత జనవరి 1, 2025 నాటికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు.

# ప్రజావాణి పిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- పిర్యాదులను స్వీకరించిన మేయర్ అమర్ సింగ్, కమిషనర్ త్రిలేశ్వర్ రావు




ప్రజావాణిలో విజ్ఞప్తులను స్వీకరిస్తున్న అధికారులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః ప్రజావాణిలో అందిన పిర్యాదులను వెంటనే పరిష్కరించాలి పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్ అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి పిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజావాణిలో ప్రజలనుండి అందే ఆర్జీలను,వినతులను సత్వరమే పరిష్కరించడమే ధ్యేయంగా అధికారులు దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని నగర మేయర్ అమర్ సింగ్ అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు, డిప్యూటీ ఇంజనీర్ జి.సాయినాథ్ గౌడ్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ రవి గౌడ్




విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ రవి గౌడ్. ఈ కార్యక్రమానికి మండలంలోని బలంపేట్ గ్రామం కస్తూర్బా పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో భాగంగా ఎస్ఐ రవిగౌడ్ మాట్లాడుతూ వెపన్స్ 303 మస్కట్ 7.62 ఎమ్ఎమ్ ఎస్ఎల్ఆర్ 9 ఎంఎం కార్బన్ 9 ఎమ్ ఎమ్ క్రిస్టోల్ 7.62 ఎమ్ఎమ్ ఇతరత్రా వాటి ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పిఎస్ నందు జరిగే వివిధ భాగాల పనితీరు డ్యూటీలు జరిగే విధానం బాల్య వివాహాలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరంగా చటన చర్యలు తప్పని హెచ్చరించారు. 1098.100.181 న్యాయచట్టాలు కోర్ట్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా కస్తూర్బా పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ రైతు రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ద్వితీయ బహుమతి. తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తాం

## –చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ రాములు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) ః మార్కెట్ అభివృద్ధికి కృషి చేసి మార్కెట్ ఆదాయాన్ని పెంచాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్‌చైర్మెన్ బ్యాగరి రాములు, డైరెక్టర్లు సోమవారం చేవెళ్ల మార్కెట్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. వారిని ఎమ్మెల్యే కాలె యాదయ్య శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు మాట్లాడుతూ.... చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ ఆదాయ వనరులను సమకూర్చి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు పండించిన ధాన్యంకు ప్రభుత్వం మద్దతు ధర అందే విధంగా కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కాలె యాదయ్యకు రుణపడి ఉంటామని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్లు మున్నూర్ జనార్దన్, మల్లేష్, నరేందర్, కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు తదితరులు ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో

# ఘనంగా జాతీయ నూనె గింజల పరిశోధనల సమీక్షా సమావేశం



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జాతీయ నూనె గింజల పరిశోధనల సమీక్ష మరియు ప్రణాళికల రూపకల్పనకు ఉద్దేశించిన రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం వాటర్ టెక్నాలజీ సెంటర్ లో ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కుసుమ మరియు అవిసెలు పంటలపై పరిశోధనలు చేస్తున్న ప్రముఖ శాస్త్రవేత్తలు 150 మంది పాల్గొని వివిధ పరిశోధన అంశాలు మరియు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై కూలంకుషంగా చర్చించారు.

ఈ కార్యక్రమంను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ( PJTAU) మరియు జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ (ICAR-IIOR) లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి .ఈ కార్యక్రమంకు డా. టి. ఆర్. శర్మ ICAR -DDG, న్యూ ఢిల్లీ ) అధ్యక్షత వహించి ప్రస్తుతం ఇండియా 1.7 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి నూనెలని దిగుబడి చేసుకుంటున్నదని,దీని తగ్గించడానికి జాతీయ నూనె గింజల మిషన్ ని భారత ప్రభుత్వం ప్రారంభించిందన్నారు కావున మనం చేసే పరిశోధనలు నూనె గింజ పంటల సాగును పెంచి, రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. ముళ్ళు లేని కుసుమ రకాలను వృద్ధి చేయాలన్నారు. అన్ని పరిశోధన సంస్థలు సంయుక్తంగా పరిశోధనలు చేయడం వల్ల కుసుమ మరియు అవిసెలలో చాలా నూతన రకాలను వృద్ధి చేయడం జరిగిందని శర్మ వివరించారు. డా. సంజీవ్ గుప్త (%×జూా=-ూణ+%, న్యూ ఢిల్లీ ) మాట్లాడుతూ చాలా ప్రాంతాలలో కుసుమ మరియు అవిసె పంటలకు ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ముఖ్యంగా ఈ నూనె గింజల పంటలలో లైనోలేనిక్ ఆసిడ్ ఎక్కువగా ఉండడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది అన్నారు. కానీ ఈ పంటల సాగు ఇంకా పెంచి రైతులకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. డా.మాథూర్ ( డైరెక్టర్, %××ూా=%) గత సంవత్సరం కుసుమ మరియు అవిసెలలో చేపట్టిన పరిశోదన ఫలితాలను క్లుప్తంగా వివరించారు. డా. జెల్లా సత్య నారాయణ ( డీన్ అఫ్ అగ్రికల్చర్, %ూజీూాఖ% ) మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం చాలా వరకు కుసుమ సాగును ప్రోత్సహిస్తూ రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంను అందిస్తుందన్నారు. విశ్వ విద్యాలయం చీడ పీడలను తట్టుకునే రకాలను వృద్ధి చేయడమే కాకుండా కుసుమ నూనె కూడా ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమ మరియు అవిసెలు సాగు చేస్తున్న రైతులను సన్మానించారు. డా. సి. సుధాకర్ ( ప్రధాన శాస్త్రవేత్త ) సమన్వయ కర్తగా వ్యవహారించి ప్రారంభ సమావేశంలో ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రతినిధులు, ప్రధాన శాస్త్రవేత్తలు, వివిధ రాష్ట్రాల కు చెందిన 150 మంది శాస్త్రవేత్తలు, విద్యార్థులు మరియు రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి కృషి చేస్తా

## – జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పండ్ల మనోజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) : రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి చొరవ తో పని చేస్తానని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పండ్ల మనోజ్ అన్నారు. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన కేంద్ర నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పండ్ల మనోజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల పోరాటాన్ని ఆవళింపు చేసుకుంటూ ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. దేశంలో అగ్రభాగంలో ఉండాల్సిన బీసీలను ఐక్యం చేసి వారిలో చైతన్యం నింపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం తరపున పని చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ విద్యార్థి సంఘం కమిటీ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కులకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యగౌడ్, గణేష్‌చారి, దుర్గాగౌడ్, జాజుల లింగంగౌడ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## –టీపీయూఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు సురధీర్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) ః ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీయూఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు గణపురం శాఖ పిలుపు మేరకు సోమవారం చేవెళ్ల మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను సత్వరమే ప్రకటించాలని, పీఆర్సీని ప్రకటించి అమలు పర్చాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్జీటీ ఉపాధ్యాలకు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డివిజన్ అధ్యక్షులు మోర లక్ష్మణ్, చేవెళ్ల మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, హరిశంకర్, రవి తదితరులు ఉన్నారు.

# బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన పి.సరస్వతి



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 28): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. సర స్వతి. మ హే శ్వ ర ం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనరు బదిలీపై జీ రఘు వెళ్లినందున, అల్లంపూర్ లో కమిషనర్ ఉన్న సరస్వతి బదిలీపై వచ్చి బడంగ్పేట్ కార్పొరేషన్ కు సోమవారం నూతన కమిషనర్ గా పి. సరస్వతి పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డికీ జన్మదిన శుభాకాంక్షలు

## ★సోషల్ మీడియా కన్వీనర్ సిద్దేశ్వర



బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 28): ప్రజా నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సోషల్ మీడియా కన్వీనర్ సిద్దేశ్వర్. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నివాసి సోషల్ మీడియా కన్వీనర్ సిద్దేశ్వర మర్యాదపూర్వకంగా రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొగులేంటి శ్రీనివాస్ రెడ్డి కీ పూల బొక్కే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిద్దేశ్వర

# దీపావళి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి

## ★ఆడపడుచులకు దీపావళి కానుక అందజేసిన కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28),దీపావళి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ఆడపడుచులకు కేఎల్ఆర్ దీపావళి కానుక అందజేశారు.మైనార్టీ ఛైర్మన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, ఆహార పదార్థాలు, చీరెలను పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కేఎల్ఆర్ సహా దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. పేదలకు మానవతా దృక్పథంతో సరుకులు పంపిణీ చేయడం సంతోషం అన్నారు.ప్రతీ నాయకుడు, కార్యకర్త, కార్పొరేట్ సంస్థలు పండుగలకు దుబారా ఖర్చులు చేయకుండా, బస్తీల్లో సేవ కార్యక్రమాలు చేస్తే పేదరికం పోతుందన్నారు.తనతో పాటు ఇతర నాయకులతో వస్త్రాలు పంపిణీ చేయించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నేత ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన పాలకూర్ల హంసమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేత పాలకూర్ల రాజుగౌడ్ ఆదివారం మృతురాలి కుటుంబీకులను పరామర్శించి వ్యక్తిగతంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబీకులను పరామర్శించినవారిలో స్థానికులు వెంకటయ్య, సత్యనారాయణ, గణేష్, రామస్వామి, రఘుపతి, శ్రీను, యాదయ్య, రాజు, శంకరయ్య ఉన్నారు.

తాండూరులో జరిగిన ప్రజా వాణికి

## తొమ్మిది దరఖాస్తులు

● అర్జీలు పెట్టుకున్న జనం

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 28):
తాండూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన ప్రజా వాణి కార్యక్రమంకు వివిధ సమస్యల పరిస్కారం కోసం తొమ్మిది దరఖాస్తులు వచ్చాయి ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు లను సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ స్వికరించారు వచ్చిన దరఖాస్తు లల్లో ఆరు ధరణి, రెవిన్ను, కరెంట్, మున్సిపల్‌కు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు సమస్య పరిస్కారం కోసం ఆయా శాఖ లకు పంపినట్లు వారు పేర్కొన్నారు.

మాల మహానాడు సభను విజయవంతం చేసిన

## ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

● వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాగర్ కర్నూల్ లో జరిగిన మాలల ఆత్మగౌరవ భారీ బహిరంగ సభను వికారాబాద్ జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగస్తులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు యువజన సంఘాల నాయకులు మహిళలు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చి మాలల ఆత్మగౌరవ సభలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు బి.వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు.

# మా గ్రామంలో దొంగ ఓట్లను చేర్చవద్దు

● ప్రజా వాణిలో పిర్యాదు చేసిన కరీంపూర్ గ్రామస్తులు



ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కరీంపూర్ గ్రామస్తులు ..

కోటపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 28): గ్రామానికి సంబంధంలేని వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్పించేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని, గ్రామానికి సంబంధం లేని వారి పేర్లను గ్రామంలో ఓటరు జాబితాలో చేర్పించవద్దని సోమవారం వికారాబాద్ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కరీంపూర్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన ఫిర్యాదులో... కరీంపూర్ గ్రామంలో 650 ఓట్లు ఉండగా.. కరీం పూర్ గ్రామానికి సంబంధం లేకుండా హైదరాబాదు లో నివసిస్తున్న 80 మంది పేర్లను తెచ్చి కరీంపూర్ గ్రామ ఓటర్ జాబితాలో చేర్పించేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని, వారు పెట్టిన అప్లికేషన్లు రద్దు చేసి మాకు న్యాయం చేయాలని, గత 2023 సంవత్సరం లో కూడా ఇలాంటి తతంగానికి పాల్పడి 150 ఓట్లు చేర్పించేందుకు ప్రయత్నం చేయగా అప్పటి అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే స్పందించిన అడిషనల్ కలెక్టర్ మా గ్రామానికి చేరుకొని విచారించి 150 ఓట్లు బోగస్వని తేల్చి వెంటనే రద్దు చేయడం జరిగింది. అలాగే గ్రామంలో ఎవరైతే నివసిస్తున్నారో వారి పేర్లు మాత్రమే ఓటరు జాబితాలో ఉండాలంటూ గ్రామపంచాయతీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. మా గ్రామానికి సంబంధం లేని వారిని తెచ్చి, ఓటరు జాబితాలో చేర్పించడం సరికాదని ఈ విషయంపై స్పందించి అధికారులు చొరవ తీసుకొని రద్దు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొంతమంది స్వార్థానికి ఎమ్మార్వో, బిఎల్ఓలను ఒత్తిడి చేసి అప్లికేషన్లు ఆమోదించాలని ప్రలోభ పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని, మా గ్రామానికి సంబంధం లేని వారి పేర్లు ఓటర్ లిస్టులో చేర్చితే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ను కలిసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని కరీంపూర్ గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు.

పోలీసుల ఆయుధాలపై విద్యార్థి దశ నుంచే

## అవగాహన కలిగి ఉండాలి

● యాలాల ఎస్ఐ శంకర్

● ఓపెన్ హౌస్ లో కేజీబీవీ విద్యార్థులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శంకర్

యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 28):
కేజీబీవీ విద్యార్థులకు పోలీసులు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదని యలాల్ ఎస్ఐ శంకర్ అభిప్రాయపడ్డారు. పోలీసు అమరవీరుల దినోత్సవం వార్షికోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ప్రదర్శనలో ఉంచారు. సుశిక్షుతులైన సిబ్బందిచే సందర్శనకు విచ్చేసిన, విద్యార్థులకు ఆయుధాల గురించి అవగాహన కల్పించారు.ఏ సందర్భంలో ఎలాంటి ఆయుధాన్ని వినియోగిస్తారు వాటి పనితీరు గురించి ఈసందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యాలాల కేజీబీవీ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు

# సీఎం రేవంత్ రెడ్డి కృషి

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

● రూ.6 కోట్ల 80 లక్షలతో అతిథి గృహ నిర్మాణానికి భూమి పూజ



అతిథి గృహ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 28): కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో రూ.6 కోట్ల 80 లక్షలతో అతిథి గృహ నిర్మాణానికి కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ రంగాల్లో వెనకబాటుకు గురైన కొడంగల్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి పనులకు నిధులు మంజూర్ చేయడం జరుగుతుందని తెలిపారు. కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) పరిధిలో మున్సిపాలిటీలు, గ్రామాలు, తండాల్లో అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, వికారాబాద్, నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు ఎస్.రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, రమేశ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సి.బాల్‌రాజ్, మాజీ సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు జీ.రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివప్ప, ఓంప్రకాశ్, నరేందర్, జీ.రాము, రమేశ్, కృష్ణంరాజు, దస్తప్ప, యాదిరెడ్డి, సయ్యద్ హమీద్, అశ్వాక్, సిరాజుద్దీన్, సుభాష్‌నాయక్, శ్రీనివాస్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని

# మండల తాహాసిల్దార్‌కు వినతి పత్రం



తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెండింగ్ బిల్లుల చెల్లింపు మరియు పెండింగ్ నాలుగు డీఏ లు చెల్లింపు, పీఆర్సి అమలు వంటి సమస్యలపై రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తీసుకున్న నాలుగు దశల ఉద్యమ కార్యాచరణలో భాగంగా నేడు వికారాబాద్ మండల తాహసిల్దారు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. మండల అధ్యక్షులు రాఘవేందర్ గుప్తా మాట్లాడుతూ ఐదు డీఏ లు పెండింగ్లో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒకటి మాత్రమే ప్రకటించడం చాలా అన్యాయం అని అన్నారు. వేతనాలపై ఆధారపడి జీవించే ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా రావలసిన డి ఏ ల కోసం కూడా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి మిగతా పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలని పిఆర్సి నివేదిక తెప్పించుకొని తెలంగాణ రాష్ట్రంలో రెండవ పియార్సి ని 50% ఫిట్మెంట్తో అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న జిపిఎఫ్, సరెండర్ లీవ్ మెడికల్ బిల్లులను,మార్చి-24 నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వారికి రావాల్సిన అన్ని రకాల బకాయిలు గ్రాట్యుటీ , కమ్యుటేషన్, సంపాదిత సెలవులను నగదు రూపంలో వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు కొత్తగడి అంజిరెడ్డి, తపస్ రాష్ట్ర బాధ్యులు జాక వెంకటేశం, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ కుమార్, సంగమేశ్వర్, హమ్మయ్య, మండల మహిళా కార్యదర్శి అనురాధ ఉపాధ్యాయులు బస్వరాజు, అంజిరెడ్డి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# మత్స్యకారులను లక్షాధికారిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28): తెలంగాణ రాష్ట్రంలోనే చెరువులన్నిటిని సుందరీ కరణ మార్చి మత్స్య కార్మికులను జీవనోపాధి కల్పిస్తూ లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలోని నంది వాగు ప్రాజెక్ట్ లొ 100% రాయితీతో చేప పిల్లలను నంది వాగు ప్రాజెక్టులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో చెరువుల నిర్మాణం జరిగిందని కూడుకపోయిన చెరువులను పునరుద్ధరించి చెరువులను షష్యశ్యామలంగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలోని కోటపల్లి ప్రాజెక్టు మరమతుల కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేసిన ఘనత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అదేవిధంగా నంది వాగు ప్రాజెక్టుతో సహా తెలంగాణ ప్రాజెక్టులన్ని అధునేకరించి మత్స్య కార్మికులను జీవనో ఉపాధి కల్పించడమే మన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు రాష్ట్రంలోని ముదిరాజ్ సంఘాలు మత్స్య కార్మికులు సమన్వయంతో చేపలను పెంచుకొని జీవనోపాధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుధీర్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, ఎఫ్ డి ఓ సౌజన్య, ఏడి ఈ వెంకన్న, ఎఫ్ ఎఫ్ డి మునిందర్, వ్యవసాయ శాఖ అధికారి జయశంకర్, తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు బోయిని రాజు, ప్రధాన కార్యదర్శి అంబదాస్ ఎఫ్ఏలు మహేష్ ప్రశాంత్ నర్సింలు నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# నేడు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ వ్యవసాయ అధికారి పి.శిరీష




కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 28) : మండల పరిధిలోని అల్వాల్ రైతు వేదిక లోనేడు మంగళవారం ఉదయం 10 గంటలకి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పలు అంశాల పైన శిక్షణ కార్యక్రమం ఉంటుందని వ్యవసాయ అధికారి తెలిపారు. కావున మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు హాజరు కావాలని ఓ ప్రకటనలో తెలిపారు.అంశాలు: వరి కోత మరియు పత్తి తీయుటలో మెలకువలు గురించి, యాసంగి పంటలు మొక్కజొన్న సాగు గురించి ,పత్తి,మొక్కజొన్న,సోయాబీన్, పెసర్లు కొనుగోలు సంబంధించి విషయాల గురించి తెలియజేయడం జరుగుతుంది.అదేవిధంగా శాస్త్రవేత్తలతో నేరుగా రైతులు మాట్లాడవచ్చు,అని మండల వ్యవసాయ అధికారి పి .శిరీష ఓ ప్రకటనలో తెలిపారు.

# కమ్యూనిటీ హాల్ తోపాటు రోడ్డు పనులను ప్రారంభించిన మేయర్

- 23వ డివిజన్లో కమ్యూనిటీ హాల్, 24వ డివిజన్లో రోడ్డు నిర్మాణ పనులు



కమ్యూనిటీ హాల్ నిర్మాణం.

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 28): పలు డివిజన్లోనీ కమ్యూనిటీ హాల్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ మారుతి నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను, అదేవిధంగా అల్మాస్గూడ లోని 24వ డివిజన్ విశాఖ నగర్ ఆర్ వి ఆర్ కాలనీలకు సంబంధించిన సిసి రోడ్లను నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి సోమవారం ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిఈ జ్యోతి రెడ్డి, ఏ ఈ వినీల్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి,పెద్దబావి సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొయపల్లి రాఘువేంద్ర రెడ్డి,దిండు శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి కుమార్, అభిమానులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్లు పనులు ప్రారంభం.

# సైన్స్ డిబేట్,ఎలాక్యూషన్‌లో బహుమతులు గెలుచుకున్న షాబాద్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు



షాబాద్ మేజర్ న్యూస్ ( ఆక్టోబర్ 28 ) :యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు ఆకృతి ప్రాజెక్టులో భాగంగా మండలంలో ఉన్న నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సైన్స్ ఎగ్జిబిషన్ కోసం హైదరాబాద్ యూనివర్సిటీ కి తీసుకువెళ్ళడం జరిగింది.షాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,సర్దార్ నగర్, పోతుగల్,తాళ్లపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి తీసుకువెళ్లడం జరిగింది.అక్కడ విద్యార్థులకు సైన్స్ డిబేట్,సైన్స్ క్విజ్,ఉపన్యాస పోటీలు మరియు సైన్స్, ఆర్ట్స్ పోటీలను నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా ఈరోజు విద్యార్థులకు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారు విజేతలను ప్రకటించి బహుమతులను అందించారు.అందులో మన షాబాద్ మండల ప్రభుత్వ పాఠశాలల పిల్లలు హైదరాబాద్ లోని ప్రైవేట్ విద్యాసంస్థల పిల్లలతో పోటీపడి ఈ బహుమతులను గెలుచుకున్నారు.అందులో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సైన్స్ డిబేట్ లో రెండవ బహుమతిని, పోతుగల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఎలాక్యూషన్ లో రెండవ బహుమతి ని గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు,మెడల్స్ ను,సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది.వీటితోపాటు ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు కూడా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీఈవో రేఖ శ్రీనివాసన్, క్వాల్కమ్ తరుపున సుధీర్,ఆకృతి ప్రాజెక్టు ప్రోగ్రాం మేనేజర్ ముంతాజ్ పర్వీన్,సీనియర్ అసోసియేట్ అమర్నాథ్ యాదవ్,డిస్టిక్ అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీను యాదవ్,ప్రాజెక్ట్ లీడ్ కే పవిత్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు డుమ్మా..!




ప్రజావాణికి హాజరైన అదికారులు

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 28): అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ లేదా మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. కాని ఈ ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు మాత్రం హాజరు కావడం లేదు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అనురాధ ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఐదే శాఖల అధికారులు హాజరు కావడం గమనార్హం. హాజరైన శాఖలు మండల రెవిన్యూ అధికారిణి డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ అనురాధ, ఎంపివో విజయ్ కుమార్, ఉపాధి హామీ ఏపివో లక్ష్మిదేవి, వెటర్నరీ అసిస్టెంట్ అధికారిణి కనకరాణి, ప్రణాళిక శాఖ ఎంపీఎస్ఓ బాలయ్య ఐదు శాఖల అధికారులు హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు మాత్రం ప్రజావాణి కార్యక్రమమా..? అయితే మాకేంటి మేమెందుకు హాజరు కావాలనే విధంగా వారు వ్యవహారిస్తున్నారని మండల ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ప్రతి సోమవారం ప్రజావాణికి అధికారులే కరువైతే ఇక ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని వాదనలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.నిబంధనల ప్రకారం ప్రతి శాఖ అధికారి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే విధంగా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



అధికారులు డుమ్మా కొట్టడంతో కాలీగా ఉన్న కుర్చీలు

# నాగారం మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.భాస్కర్ రెడ్డి



కీసర, మేజర్ న్యూస్:నాగారం మున్సిపల్ కమిషనర్‌గా ఎస్ భాస్కర్ రెడ్డి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి ఆయనకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,18 వ వార్డ్ కౌన్సిలర్ పంగ హరిబాబు, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన రఘు కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ఆరుమంది పేకాట రాయుళ్ళు అరెస్ట్, పదివేల రూపాయలు స్వాధీనం

● తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్



పేకాట ఆడిన వారిని అరెస్ట్ చేసిన దృశ్యం.

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః తాండూరు పట్టణ సమీపంలోని అంతారం గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరు మందిని సోమవారం నాడు తాండూరు టౌన్ పోలీసులు పట్టుకున్నారు.అంతారం గ్రామానికి చెందిన ఆరు మంది పేకాట ఆడుతుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి నుండి పది వేల తొంభై రూపాయల తోపాటు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న అంతారం గ్రామానికి చెందిన శాంతప్ప,శ్రీనివాస్, దస్తప్ప, కృష్ణ,పురుషోత్తం,ఆంజనేయుల పై కేసు నమోదు చేసినట్లు తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. వీరిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని,అలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు సిఐ పేర్కొన్నారు. ప్రతిఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి



### తహసిల్దార్‌కు వినతిపత్రం

యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః మండలం కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం-తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ అంజయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తపస్ యాలాల్ శాఖ తరపున తహసిల్దార్‌కు ఉపాధ్యాయుల సమస్యలపై మెమో రండం ఇచ్చారు, మండల అధ్యక్షుల శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కరణం లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ఐదు డీఏలు పెండింగ్లో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 మాత్రమే ప్రకటించడం చాలా అన్యాయం అని అన్నారు. వేతనాలపై ఆధారపడి జీవించే ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా రావలసిన డిఏ ల కోసం కూడా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి మిగతా పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని పిఆర్సి నివేదిక తెప్పించుకొని తెలంగాణ రాష్ట్రంలో రెండవ పియార్సి ని 50% ఫిట్మెంట్తో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న జిపిఎఫ్, సరెండర్ లీవ్ లాంటి బకాయి బిల్లులను వెంటనే ఆమోదించాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలను ఇంకింత ఉవ్వేత్తున చెస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జి.బస్వరాజ్, జె.చెంద్రశేఖర్,టి.శేఖర్, నరహరి రెడ్డి, జనార్దన్ రెడ్డి,మండల బాధ్యులు అర్చన, యం.శంకర్, జి.నరేశ్, కె.భరత్, డి.శ్రీనివాస్ ,యల్.నరేశ్, కె.శశిధర్ రావు, ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్, మంగళ డోకే, ప్రశాంతి, గోపాల్, బి.శివకుమార్, పండరి, మల్లికార్జున్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## పరిగి ఆర్టీసిలో హోమ్ డెలివరీ ప్రారంభం

● రంగారెడ్డి సేల్స్ టీమ్ లీడర్ విశ్వనాథ్ గౌడ్



పరిగి డిపో నుండి హోమ్ డెలివరీ బుకింగ్ చేసుకుంటున్న కస్టమర్

పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః పరిగి ఆర్టీసి డిపో పరిధిలో హోమ్ డెలివరీ ప్రారంభమైందని రంగారెడ్డి సేల్స్ టీమ్ లీడర్ విశ్వనాథ్ గౌడ్ అన్నారు. పరిగి నుండి కుషాయి గూడ కౌంటర్ కు హోమ్ డెలివరీ కి సోమవారం మొదటి బుకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అన్ని డిపోల నుండి హైదారాబాద్, సికింద్రా బాద్ జంట నగరాల్లో హోమ్ డెలివరీని టీజీఎస్ ఆర్టీసి ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా పరిగి డిపో నుండి మొదటి బుకింగ్ పరిగికి చెందిన బాలు బుకింగ్ చేశారని పేర్కొన్నారు. ఎవ్వరైనా కస్టమర్లు ఇక్కడి నుండి హైదారాబాద్ , సికింద్రా బాద్ నగరాల్లో ఏవైనా డెలివరీ పంపించడానికి ఆర్టీసీ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

## పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలి

● టీపీయూఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శి మధుసూదన్ రావు, సాయిబాబా



డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న తపస్ సంఘం నాయకులు

పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని టీపీయూఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శి మధుసూదన్ రావు, సాయిబాబా డిమాండ్ చేస్తూ సోమవారం పరిగి మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్నో ఆశలతో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే డిఏ సి ఆర్ సి పెండింగ్ బిల్లులు పరిష్కారం అవుతాయని, ఉపాధ్యాయులు పది నెలలకు పైగా ఎదురు చూస్తునే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు . గత ప్రభుత్వం చేసిన గాయాలను మాన్పించేలా నేటి ప్రభుత్వమైనా ధర్మబద్ధంగా వ్యవహరిస్తుందని ఉపాధ్యాయులు భావించారని దశాబ్దాల కాలంగా ఒకటవ తేదీన జీతాల చెల్లింపు అనవాయితీని కొనసాగించడమే పెద్ద బహుమతి అన్నట్లుగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం గమనించాల్సిన విషయమన్నారు. ఇచ్చిన కనీస హామీలను నెరవేర్చాల్సిన బాధ్యతను మరిచి ఐదు డిఏలు, ఉపాధ్యాయులు ఉద్యోగులు వారి ఖాతాల నుండి రావలసిన జీపిఎఫ్ లు, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, జీతాలకు సంబంధించిన సప్లమెంటరీ బిల్లులు, మొదలైన ఏరియర్స్ బిల్లులు ఈ కుబేర్ ద్వారా రావలసిన అనేక పెండింగ్ బిల్లులు పేరుకుపోయి ఉందని అకౌంట్‌లో జమకాక పోవడం పట్ల ఉపాధ్యాయులు వారి కుటుంబాలు తమ అవసరాల సర్దుబాటుకై ఇబ్బంది పడుతున్నారన్నారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకోవడం పట్ల తాత్సారం ప్రదర్శిస్తూ జాప్యం చేయడాన్ని తపస్ తీవ్రంగా ఖండిస్తుందనీ పేర్కొన్నారు. ధర్మబద్ధంగా ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక చెల్లింపులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగీత, వీణ, మంజుల, అఖిల, రాకేష్, శ్రీనివాస్, కర్నాకర్, ప్రవీణ్ కుమార్, ఎమ్మార్శి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి అధికారులకు సూచించారు.సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి (71) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతుల పై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతని స్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన: కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి



చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కుల్కచర్ల మేజర్ న్యూస్(అక్టోబర్28): విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కులకచ్చర్ల ఎస్సై అన్వేష్ కుమార్ రెడ్డి తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వికారాబాద్ ఎస్పీనారాయణరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కుల్కచెర్ల పీఎస్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి పోలీస్ స్టేషన్ పనితీరు. క్రిమినల్ చట్టాలు, సైబర్ మోసాలపై విద్యార్థినీ విద్యార్థులకుఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల రహిత సమాజంగా తీర్చిదిద్దాలి

## –ఆలూరులో బాల్యవివాహాల రహిత భారత్ కార్యక్రమం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) ః బాల్యవివాహాల రహిత సమాజంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా బాలల సంక్షేమాధికారి విజయలక్ష్మి, ఆలూరు మాజీ సర్పంచ్ విజయలక్ష్మినర్సింలు అన్నారు. ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో, అశ్రిత స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పర్వతాలు, మాధవ్‌రెడ్డి అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామంలోని బాల్యవివాహాల రహిత భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బాల్యవివాహాల నిరోధక చట్టం ఏర్పడి 18ఏళ్లు అవుతుందని నేటికి బాల్యవివాహాలు జరగడం దూరదృష్టకరమన్నారు. బాల్యవివాహాల నిర్మూలన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలతో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. బాల్యవివాహాలు జరిగినట్లు తెలిస్తే చైల్డ్‌లైన్ సర్వీస్, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. 14ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే కార్మికశాఖ, హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలన్నారు. 18ఏళ్లలోపు పిల్లలు ప్రమాదాకరమైన పనుల్లో ఉన్నట్లయితే 1098 దృష్టికి తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంత్‌రాములు, ఆలూరు మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేశ్, అశ్రిత సంస్థ సభ్యులు ఉమమహేశ్వరి, రాధిక, దశరథ్, మహేశ్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు ఉన్నారు.

# విద్యార్థులు గెలుపోటములను ఆనందంగా స్వీకరించాలి

## –ఎంజేపీటీ మియాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ జి.నరసింహా

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) ః విద్యార్థులు గెలుపోటములను ఆనందంగా స్వీకరించాలని ఎంజేపీటీ మియాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ జి.నరసింహా అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరుగుతున్న బాలికల జిల్లాస్థాయి క్రీడోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎంజేపీటీ మియాపూర్ పాఠశాల ప్రిన్సిపల్ నరసింహా హాజరయ్యారు. విద్యార్థులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు ఆటలు స్పిరిట్‌తో ఆడాలని, ఓడిన,గెలిచిన ఆనందంగా స్వీకరించాలన్నారు. విద్యార్థి జీవితంలో క్రీడలు చాలా అవసరమన్నారు. క్రీడల్లో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం కాలబైరవవాస్టకం నృత్యాన్ని ప్రిన్సిపల్ డైరెక్షన్ చేసి ప్రదర్శింపజేశారు. ఇబ్రహీంపట్నం ప్రిన్సిపాల్ సోని ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈపోటీల్లో 17పాఠశాలల విద్యార్థులు, 17కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## షాబాద్‌లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 28 ) : బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు షాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల సభ్యత్వ ప్రబారి వికారాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వినయ్,లంబడి రాజు,రాజేష్, ప్రశాంత్,విజయ్,అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# భూదాన్ భూములను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 28): కందుకూరు మండలం తిమ్మాపూర్‌లో గల భూదాన్ భూములను మండల రెవెన్యూ అధికారులు పరిశీలించారు. తిమ్మాపూర్ రెవెన్యూ పరిధిలోని 197,444,453,454,455,573,574,575 సర్వేనంబర్‌లలో భూదాన్ భూములు క్రయవిక్రయాలలో అవకతవకలు జరిగాయని వార్తా పత్రికలలో వచ్చిన సందర్భంగా సోమవారం తాహసీల్దార్ కె.గోపాల్, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. మండల సర్వేయర్, ఆర్ఐ ద్వారా ధృవీకరించబడిన రికార్డులను ప్రభుత్వానికి సమర్పించడం జరగుతుందని తాహసీల్దార్ పేర్కొన్నారు. అవకతవకలు జరినట్లయితే ఎఫ్ఐఆర్‌ను సమక్రమంగా నమోదు చేసి సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో సీఐ సీతారాం, ఎస్.పరశరామ్, ఆర్ఐ గిరిలు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ఆర్డీవోగా ఎన్.ఆర్. సరిత

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 28) : షాద్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎన్.ఆర్. సరితను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ ఆర్డీవోగా పనిచేస్తున్న డి. వెంకట మాధవరావును మహబూబాబాద్ డీఆర్‌వోగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

# టీ కన్సల్ట్‌తో స్ట్రైపుల్ జాయింట్ వెంచర్ అగ్రిమెంట్

హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలుగు వారి టెక్నాలజీ సత్తాను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు టీ కన్సల్ట్‌కు అంకురార్పణ చేసిన సంస్థ చైర్మన్ సందీప్ మఖ్తల మరో ప్రముఖ సంస్థకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆవిష్కరణల కేంద్రం టీ హబ్‌లో రూపుదిద్దుకొని హెచ్ఆర్ సేవల రంగంలో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న డేవర్క్స్ సంస్థతో టీకన్సల్ట్ జాయింట్ వెంచర్ అగ్రిమెంట్ కు ఓకే చెప్పేశారు. ఈ మేరకు టీ హబ్ వేదికగా నేడు జరిగిన కార్యక్రమంలో ఒప్పందం కుదిరింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ కేంద్రంగా గుర్తింపు పొందిన టీ హబ్ కేంద్రంగా ఉన్న డేవర్క్స్ సొల్యూషన్స్ ద్వారా ద్వారా మానవ వనరుల నిర్వహణ (హెచ్ఆర్ సొల్యూషన్స్)కు సంబంధించి స్ట్రైపుల్ సాఫ్ట్‌వేర్ ను రూపొందించారు. కృత్రిమ మేధ ద్వారా ఫేషి యల్ రికగ్నిషన్ విధానంలో హాజరను ఆటోమేటిక్‌గా ట్రాకింగ్ చేయడం, వేతనాల చెల్లింపును సమన్వయం చేయడంలో ఈ సాఫ్ట్‌వేర్ ఎంతో విభిన్నతతో పని చేస్తుంది. మానవ వనరుల డేటాను ఇటు ఉద్యోగి అటు సంస్థ పరంగా సరైన రీతిలో సమన్వయం చేసేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ ద్వారా సేవలు అందిస్తుంది. %ఝుఝు% ప్లాట్‌ఫాం కేంద్రంగా పనిచేసే ఆ సాఫ్ట్‌వేర్ అన్ని రంగాల యొక్క మావన వనరుల నిర్వహణ సవాళ్లను అధిగమించేలా రూపొందించబడింది. ప్రత్యేకమైన బృందం ద్వారా నిరంతరం సేవలు అందిస్తూ తన ప్రత్యేకతను కలిగి ఉంది. ఇంతటి ప్రత్యేకతను కలిగిన స్ట్రైపుల్ సాఫ్ట్‌వేర్ తన సేవలు అందించేందుకు సరైన అవకాశాల కోసం ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలో టీ కన్సల్ట్ తెలుగు టెక్నాలజీ ఆవిష్కరణలకు అందిస్తున్న మద్దతు, ప్రోత్సాహం గుర్తించి టీ కన్సల్ట్ చైర్మన్ సందీప్ మఖ్తలను స్ట్రైపుల్ సంస్థ ప్రతినిధులు సహకరించి తమ ఆలోచనలు పంచుకున్నారు. తెలుగు ఆవిష్కరణలకు, టెలుగు టెక్కీలకు అండగా ఉండేందుకు, అంతర్జాతీయ స్తాయిలో వారికి అవకాశాల కల్పన చేసేందుకు టీ కన్సల్ట్‌ను ప్రారంభించిన విధానాన్ని పేర్కొన్న సందీప్ మఖ్తల స్ట్రైపుల్ కు అవకాశాల కల్పనకు అంగీకరించారు.

## మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి, బీజేఎంసీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) : మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి, బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటికి అంకం శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నారని కొనియాడారు. అలాంటి నాయకుడు నిండు నూరేళ్లు ప్రజల మధ్య సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు వివరించారు.

## విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉంది : మున్సిపల్ బిజెపి ఇన్చార్జి వాసుదేవ్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 28) విద్యార్థుల మధ్య తన పుట్టినరోజును జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని శంకర్పల్లి మున్సిపల్ బిజెపి ఇంచార్జ్ వాసుదేవ్ అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శంకర్పల్లి ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు వాటర్ బబుల్స్ మరియు కుర్చీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కోసం ఎన్నో కోట్ల రూపాయలను ఖర్చుపెడుతుందని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు. పేద విద్యార్థుల కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాములు గౌడ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రెడిమిక్స్ క్లస్టర్లను తొలగించాలి

## – ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కోరిన స్థానిక కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) : ప్రజలకు నిరంతరం ఇబ్బంది కలిగిస్తున్న రెడిమిక్స్ క్లస్టర్లను తొలగించాలని హాల్ మార్క్ విసినియా, మై హోమ్ అవతార్ కాలనీలవాసులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం వారు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్ష మేరకు సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు. అంతేకాకుండా స్థానికంగా రోడ్డు నిర్మాణం, మై హోం అవతార్ జంక్షన్‌లో సిగ్నల్ ఏర్పాటు విషయంలోనూ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేష్, రామకృష్ణారెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బొంపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28): దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డినిధులతోగ్రామంలో ప్రధాన చౌరస్తా గ్రామ పంచాయితీ దగ్గర హైమాస్ట్ విధి లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడిగిన వెంటనే వీధి దీపాలకు తన నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యేకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టి కి తెస్తే సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని ఎమ్మెల్యే తెలియజేశారని కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, రాము, బషీర్, సుధాకర్, మహేష్, యాదయ్య, నర్సింలు, సతయ్య, అంతయ్య, తహెర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిమిషం ప్రజల సంక్షేమమే పోలీసుల డ్యూటీ

**నాగారం సెరినిటీ పాఠశాల ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల అవగాహన ర్యాలీ**




కీసర, మేజర్ న్యూస్:
ప్రతినిమిషం ప్రజల సంక్షేమమే విధిగా పోలీసులు విధులు నిర్వహిస్తారని కీసర సిఐ వెంకటయ్య పేర్కొన్నారు. ఎండ, వాన, పగలు రాత్రి అనే తేడా లేకుండా కుటుంబాలను కూడా త్యజించి ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసు అమర వీరులను స్మరించు కోవటం మన అందరి బాధ్యతని గుర్తుచేశారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ఎస్ ఐబి. నాగరాజు నేతృత్వంలో నాగారం సెరినిటి పాఠశాల విద్యార్థులు, ఉపా ధ్యాయులు నాగారం పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నాగరాజు మాట్లాడుతూ..... ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగానికి గౌరవం చూపించటం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన కలిగి ఉండాలి

- పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్‌లో విద్యార్థులకు అవగాహన
- పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (అక్టోబర్ 28): విద్యార్థులకు పోలీసు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. పోలీసు అమర వీరుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా సోమవారం పరిగి పోలీస్‌స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలోని జెడ్పీ హెచ్ ఎస్ నంబర్ వన్ పాఠశాల విద్యార్థులు పరిగి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే కార్యక్రమాలు, కార్యకలాపాలపై విద్యార్థులకు ఎస్సై అవగాహన కల్పించారు. రిసెప్షన్, కోర్టు డ్యూటీ, స్టేషన్ రైటర్, సెక్షన్ ఇంచార్జ్, బీసీ, పెట్రో కార్, లాకప్, ఆయుధాల నిర్వహణ వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు పోలీసుల విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయు ఉద్దేశ్యంతో, వీరికి పోలీస్ శాఖ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటం జరిగింది. ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్న తరుణంలో వాటిని నియంత్రించేందుకు యువత అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తన జీవితాలు కాపాడుకోవాలని మరియు సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.


పోలీస్ విధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సంతోష్ కుమార్

## ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

**పీర్జాదిగూడ టీ టిడిపి అధ్యక్షుడు కుతాడి నర్సింహా.**

మేడిపల్లి మేజర్ న్యూస్ అక్టోబర్ 28 :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం త్వరలోనే భారతరత్న పురస్కారాన్ని అందజేస్తుందని పీర్జాదిగూడ టీడీపీ అధ్యక్షుడు కుతాడి నర్సింహా ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్ఠానం పిలుపు నేపథ్యంలో ప్రతి నెల 28వ తేదీన ఎన్టీఆర్ కు నివాళులు అర్పిస్తున్న సందర్భంగా సోమవారం పీర్జాదిగూడలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా కుతాడి నర్సింహా మాట్లాడుతూ... దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఓ వైపు సినిమా రంగంలో మరోవైపు దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ కు త్వరలోనే భారతరత్న పురస్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆయన ఇచ్చిన ప్రతి పిలుపును అందుకునితెలంగాణలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తామని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు




తాలికోట హరికృష్ణ, మేడిపల్లి నాయకులు గద్దం లక్ష్మణ్,దొడ్డ భాస్కర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, కె. రాములు, సురేష్ బాబు, విరమణి, సువర్ణ, ఆమని, ఉప్పల్ నియోజకవర్గ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి, పసల ప్రసాద్, దేవినేని శ్రీనివాస్, సాయి నాగార్జున, బజారు హేమంత్ గౌడ్, సురేష్ ముదిరాజ్, మధు నాయుడు, లిఖిత్, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ బీసీ గర్జనను విజయవంతం చేయండి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నవంబర్ మూడవ తేదీన ఆదివారం రోజు మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని పలువురు బీసీ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఉదయం ఎల్.బి.నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర మిర్యాలగూడ బీసీ గర్జన పోస్టర్ని పలువురు బీసీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ రంగంలో తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. బీసీల జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ గర్జనను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో బీసీల కు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, దీని వెనుక దాగి ఉన్న కుట్రలను చేదించాలని పలువురు ఈ సందర్భంగా కోరారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లతో ఒకవైపు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు జీవో 29 తీసుకొచ్చి బీసీలకు ఉన్నత ఉద్యోగాలు దక్కకుండా అనేక కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
బీసీలు రాజకీయ రంగంపై పట్టు సాధించుకోకపోవడం వలననే విద్యా ఉద్యోగ ఆర్థిక రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. బీసీలు రాజకీయాల్లో రాణించాలని అందు కోసం రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు. అందుకు జరిగే ఈ పోరాటాలలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.
బీసీ రాజకీయ చైతన్య వేదిక, బీసీ జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న బీసీ గర్జనకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి చిరంజీవులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, ఆర్ కృష్ణయ్య, తెలంగాణ శాసనమండలి మాజీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్ రావు, తెలంగాణ ఉద్యమకారులు చెరుకు సుధాకర్ గౌడ్ తదితరులు ఈ సభలో పాల్గొంటారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కెవి గౌడ్, బి సి కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీసమాఖ్య అధ్యక్షులు ఎస్.దుర్గయ్య గౌడ్, ఓబీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ అవ్వరు వేణు కుమార్,బీ సీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ పటేల్. సోషల్ జస్టిస్ పార్టీ జాతీయ ప్రతినిధి వేముల కొండల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిసి స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్ గౌడ్ బాలకృష్ణ, శ్యామల యాదగిరి వంశరాజ్, బహుజన న సేన రాష్ట్ర అధ్యక్షులు వాసు కె యాదవ్,,దళిత రత్న జిల్లా వెంకట్ నక్క మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో తమ రిటైల్ కార్యకలాపాలను విస్తరించిన మిఅ బై తనిష్క్

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో అత్యంత అధునాతన , విలువైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్‌లలో ఒకటైన మిఅ బై తనిష్క్ , పండుగ సీజన్‌కు ముందు హైదరాబాద్‌లోని చందానగర్‌లో తమ అతిపెద్ద బ్రాండ్ స్టోర్‌ను ప్రారంభించింది. వినూత్న పనితనం మరియు ట్రెండ్-సెట్టింగ్ డిజైన్‌లకు ప్రసిద్ధి చెందిన మిఅ, సాంస్కృతిక చైతన్యం, గొప్ప పండుగలను వైభవంగా జరుపుకునే రాష్ట్రంలో తన రిటైల్ కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఈ కొత్త స్టోర్‌తో, మిఅ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 11 స్టోర్ లను కలిగి ఉంది, హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను మరింత పటిష్టం చేసుకుంది. ఈ ప్రత్యేకమైన వారసత్వం, బ్రాండ్ యొక్క ఆఫరింగ్స్ కు అందంను జోడిస్తుంది, దాని యవ్వన మరియు శక్తివంతమైన స్ఫూర్తిని సంపూర్ణంగా ప్రతిబింబిస్తుంది.
మిఅ బై తనిష్క్, సౌత్-3, రీజనల్ బిజినెస్ మేనేజర్ వాసుదేవరావు ఈ స్టోర్‌ను ప్రారంభించారు. మిఅ బై తనిష్క్ యొక్క ఈ నూతన స్టోర్- కల్కి టవర్స్, గంగారం, చందానగర్ వద్ద వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడినది. చెవిరింగులు, హెూప్స్, స్టడ్‌లు, ఉంగరాలు , బ్రాస్‌లెట్‌లు, ఇయర్ కఫ్‌లు, పెండెంట్‌లు, నెక్‌వేర్ మరియు మంగళసూత్రాల విస్తృత కలెక్షన్ విభిన్న శ్రేణి వినియోగదారుల అవసరాలను తీరుస్తుంది. ఫ్యాషన్ %ఈ% ప్రత్యేకమైన కలెక్షన్లకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌గా, మిఅ బై తనిష్క్ మినిమల్, ఆకర్షణీయమైన స్వర్శతో ప్రత్యేకంగా రూపొందించబడిన కొన్ని అద్భుతమైన డిజైన్‌లను కలిగి ఉంది. మిఅ స్టోర్‌లోని ఆత్మీయ, స్నేహపూర్వక సిబ్బంది మీకు అత్యుత్తమ-శ్రేణి సేవను అందించడంలో శిక్షణ పొందారు.
మిఅ బై తనిష్క్, సౌత్-3, రీజనల్ బిజినెస్ మేనేజర్ వాసుదేవరావు ఈ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని ఆధునిక, ఫ్యాషన్-పరంగా ముందున్న కస్టమర్ల స్ఫూర్తితో హైదరాబాద్‌లో మా 11వ స్టోర్‌ను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది.